# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 05 మే, 2024 | పేజీలు : 6




కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరూ ఆపలేరు 6 లో

# ఇండియా కూటమికి మంచి ఆదరణ

మళ్లీ మోదీ వస్తే ప్రజాస్వామ్యం ఖూనీ
దేశవ్యాప్తంగా భువనగిరికి గుర్తింపు
సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

బిజెపిని గద్దె దించడమే లక్ష్యం : పల్లా

గెలుపును ప్రభావితం చేసే కమ్యూనిస్టులు : రాజగోపాల్‌రెడ్డి

కెసిఆర్‌ను గద్దె దించడంలో సిపిఐ కీలకపాత్ర : బీర్ల







మెయిన్‌లో...

# మోడీని గద్దె దించాలి

## ఎంఎల్ఎ ఐలయ్య



**ప్రజాపక్షం / ఆలేరు :** కేంద్రంలో నరేంద్ర మోడీ పాలనను గద్దె దించాలంటే ఓటర్లు చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆలేరు మండలం గొలనుకొండ, శరజిపేట, టంగుటూరు, కొల్లూరు, గుండ్ల గూడెం, గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించి కార్నర్ మీటింగ్ లో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీన్ లో ఐదు గ్యారంటీలను ప్రజలకు అందించి పార్లమెంటు ఎన్నికల ముందుకు వచ్చామని అన్నారు రాష్ట్రంలో అవినీతి పాలన అంతం చేసిన ప్రజలు దేశంలోని నరేంద్ర మోడీ పాలన పోవాలంటే గద్దె దించాలని పేర్కొన్నారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న సంతోషకరం కానీ దేశంలో కూడా అధికారంలో ఉండాలని అప్పుడే మన గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అందుకు ఆలేరు నియోజకవర్గం లో 3500 ఇండ్లు తొందర్లోనే ఇస్తామని ప్రతి గ్రామానికి 40, 50 ఇండ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసే విధంగా ఉండి అధికారంలోకి రాగానే మొదటగా ఉచిత బస్సు ప్రయాణం అదే విధంగా గృహ జ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్లు లోపు విద్యుత్ బిల్లు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు మిగతా హామీలు నెరవేర్చాలంటే కేంద్రంలో అధికారంలోకి రావాలని అందుకు భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు అవసరమని వారి గెలిచినట్లయితే రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి ఎంపీపీ అశోక్ జిల్లా మహిళా అధ్యక్షురాలు నీల పద్మ వెంకటస్వామి వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు ఎంపీటీసీలు బత్తుల నరేందర్ రెడ్డి బాకీ లక్ష్మి రామ్ మల్లయ్య బీర్ల ఫౌండేషన్ మండల అధ్యక్షులు లగాని కుమార్ ఓబీసీ మండల అధ్యక్షులు మధు గ్రామ శాఖ అధ్యక్షులు బిక్షపతి నాగరాజు శ్రీపాల్ రెడ్డి అంజయ్య నాయకులు పారునంది భాస్కర్ ముదిగొండ శ్రీకాంత్ చిలుకు కిష్టయ్య దూడల అనిత అజయ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా చెరువు మట్టి అక్రమ రవాణా



**ప్రజాపక్షం/వేములపల్లి :** ఎటువంటి అనుమతులు లేకుండా సుమారు 150 ట్రాక్టర్లు నాలుగు జెసిబిలతో చెరువు మట్టిని అక్రమంగా రవాణా చేసి సొమ్ము చేసుకుంటున్నా సంఘటన మండలం లోని ఆమనగల్లు గ్రామంలో చోటుచేసుకుంది. ఈ తంతు ఒక్క ఆమనగల్లు గ్రామంలోనే కాదు మండలంలోని అన్ని చెరువుల్లో ఇదే తంతు జరుగుతుంది. అధికారులు చూస్తూ ఊరుకుండడం పట్ల ఆంతర్యం ఏందో అర్థం కావడం లేదని పలువురు ఆశ్చర్యానికి లోనవుతున్నారు.గ్రామాలోని చెరువులోని మట్టి ఇటుక బట్టీలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నట్లు గ్రామంలోని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఇది ఇదేంటని ఎవరైనా అడిగితే మా ఇష్టం ఇప్పుడున్నది మా ప్రభుత్వమని ఎవడడ్డుస్తాడో చూస్తానని నిర్లక్ష్యపు అహంకారపు సమాధానాలు చెబుతున్నట్లు ఎవరైనా అడిగితే వారిపై దాడి చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్లు గ్రామస్తులు భయపడుతున్నారు. చెరువు సామర్థ్యాన్ని మించి లోతు తవ్వినట్లయితే చెరువునీరంతా చెరువు పక్క ఉన్న పొలాలు కావచ్చు నివాస ప్రాంతాలు కావచ్చు జాలుదిగి నివసించడానికి లేదా పంట పండించుకోవడానికి వీలు లేకుండా పోతుందని గ్రామస్తులు భయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకోకపోతే మరింత నష్టం జరిగే ప్రమాదం ఉన్నదనీ ప్రజానికం గుసగుసలాడుకుంటున్నారు.

# ఎన్నికల నిర్వహణకు కష్టపడి పనిచేయాలి



**ప్రజాపక్షం/నల్లగొండ :** ప్రతి సూక్ష్మ పరిశీలకులు బాగా పని చేసి పార్లమెంటు ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించి విజయవంతం చేయాలని కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశీ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయావరణం లోని ఉదయాదిత్య భవన్లో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా నియమించిన ఎన్నికల సూక్ష్మ పరిశీలకుల శిక్షణ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల విధులు చాలా కీలకమని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన సూచించారు. ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రంలో గుర్తుగా చూపించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిన 12 గుర్తింపు కార్డులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, పార్లమెంట్ ఎన్నికల శిక్షణ నోడల్ ఆఫీసర్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రామిక్, మాస్టర్ ట్రైనర్ డి.బాలు, తదితరులు హాజరయ్యారు. తరువాయి 6లో

# చామలను గెలిపించండి... అభివృద్ధి బాధ్యత నాది



## ఎంఎల్ఎ రాజగోపాల్‌రెడ్డి

**ప్రజాపక్షం/చండూరుః** భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాది అని భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ , మునుగోడు ఎంఎల్ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం చండూరు మండల స్థాయి, చండూరు మున్సిపాలిటీలోని బూత్ లెవల్ స్థాయి సన్నాహక సమావేశంను ఉడుతలపల్లిలోని జి.వి.ఎల్ గార్డెన్‌లో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంఎల్ఎ రాజగోపాల్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అందరూ కలిసి కట్టుగా పనిచేసి చామల కిరణ్ కుమార్ రెడ్డికి భువనగిరి నియోజకవర్గం పరిధిలోనే చండూరు మండలం మరియు మున్సిపాలిటీలో అత్యధిక మెజార్టీతో వచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తను గండెల్లో పెట్టుకొని చూసుకుంటానని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పని ఖతం అయిపోతుందని చివరికి ఆ పార్టీలో కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావు తరువాయి 6లో

## రాజగోపాల్‌రెడ్డికి ఘనంగా సన్మానం



**ప్రజాపక్షం/చండూరు :** మునుగోడు ఎంఎల్‌ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని , కాంగ్రెస్ పార్టీ చండూరు మండల అధ్యక్షుడుగా నూతనంగా ఎన్నికైన ఉడుతలపల్లి మాజీ సర్పంచ్ కొరిమి అలివేలు భర్త కొరిమి కొరిమి ఓంకారంను శనివారం ఉడుతలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కావలి శేఖర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు నియోజకవర్గంలో హోం ఓటింగ్ ప్రారంభం

**ప్రజాపక్షం/చండూరు :** మునుగోడు నియోజకర్గంలో హోం ఓటింగ్ 4వ తేదీ నుంచి 5వ తేదీ వరకు జరుగుతున్నట్లు భువనగిరి పార్లమెంట్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, చండూరు ఆర్డీవో సుబ్రహ్మణ్యం తెలిపారు. మునుగోడు నియోజకవర్గం పరిధిలోని చౌటుప్పల్, నారాయణపురం, మునుగోడు, చండూరు నాంపల్లి, మర్రిగూడెం, గట్టుప్పల మండలాల పరిధిలో 236 మంది మంచానికే పరిమితమై ఇంట్లో నుంచి బయటకు రాలేని వృద్దులు, దివ్యాంగులుకు ఎన్నికల సమీషన్ ఈ హోం ఓటింగ్ సదుపాయను కల్పించారు. పోలింగ్ కేంద్రంలో ఏ విధంగా ఓటును వినియోగించుకుంటున్నారో అదే విధంగా ఓటును వినియోగించుకోవడం జరుగుతుందని అన్నారు.

## ఫలాపుష్పార్చన కార్యక్రమం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ :** మండలంలోని బూరుగడ్డలో వేంచేసియున్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో శనివారం స్వామివారికి ఆలయ అర్చకులు 19వ సహస్త్ర ఫలాపుష్పార్చన కార్యక్రమాన్ని విశేషంగా నిర్వహించారు. ఫల పుష్పార్చ కార్యక్రమంలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.భక్తుల అన్నదాన కార్యక్రమాన్ని దాతలు ముడుంబై మధుసూదన చార్యులుశ్రీలత,సూర్యతేజరహిత దంపతులు చేశారు..కార్యక్రమంలో ఆలయ ఇంచార్జి ఈవో తుమ్మల వెంకట చలపతి,ఆలయ అర్చకులు హరీష్‌కుమారచార్యులు,మనోహరచార్యులు,ఆలయ సిబ్బంది గుమ్మెత గోవిందరెడ్డి, యరగాని కిరణ్, ఉపేందర్,పూర్ణ,యరగాని వెంకటేశ్వర్లు,ముడుంబై సక్కుబాయమ్మ,లక్ష్మి ,భక్తులు పాల్గొన్నారు.

## చామలను గెలిపించండి : ఎంఎల్‌ఎ



**ప్రజాపక్షం/చిట్యాల :** నల్లగొండ జిల్లా భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఓటర్లను కోరారు. శనివారం చిట్యాల పట్టణంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, బిఆర్‌ఎస్ నుండి ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన గుత్తా అమిత్‌రెడ్డితో కలసి ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ఆశీస్సులతో భరిలో ఉన్న చామల గెలిస్తే పార్లమెంట్ నియోజకవర్గ శీఘ్రంగా అభివృద్ధిని సాధిస్తుందన్నారు. కేంద్రంలో కూడా కాంగ్రెస్‌తో కూడిన ఇండియా కూటమి అధికారంలోకి రానుందన్నారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీలు అన్ని అమలులోకి వస్తాయన్నారు. అభయ హస్తాన్ని అందించే కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని వీరేశం కోరారు. ప్రచార కార్యక్రమంలో డిసిసి నాయకులు పోకల దేవదాసు, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మి నర్సింహ్మా, జడల చిన్నమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి : ఎంఎల్‌ఎ



**ప్రజాపక్షం/నూతనకల్ :** భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలుపుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని పిఎస్‌ఆర ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ అభివృద్ధికి శ్రమించే ప్రతి నాయకుడు, కార్యకర్తకు తగిన సమయంలో గుర్తింపు లభిస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మండలం నుండి భారీ మెజార్టీ వచ్చేందుకు ప్రతి గ్రామంలోని నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు తప్పక అమలు అవుతాయన్నారు.ఆగస్టు 15న రూ.2లక్షల రైతు రుణమాఫి అవుతుందని సిఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పటికే ఇచ్చిన హామీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500లకే గ్యాస్, ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10లక్షల ఉచిత వైద్యం, గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. ఎన్నికల కోడ్ ముగియగానే మిగత హామిలు అమలు అవుతాయని చెప్పారు. బిఆర్‌ఎస్ నేతలు మరోమారు ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని వారి మాటలు నమ్మవద్దని కోరారు. అనంతరం మిర్యాల గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ మాజీ సర్పంచ్ మెంచు చంద్రయ్య, దరిపెల్లి వీరన్నల ఆధ్వర్యంలో 200 మంది కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, సీనియర్ నాయకులు గుడిపాటి నర్సయ్య, జెన్నారెడ్డి వివేక్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, మద్దిరాల మండల పార్టీ అధ్యక్షులు అవిలమల్లు, ఎన్నికల కోఆర్డీనేటర్ అభిషేక్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి, ఎంపిటిసి పన్నాల రమామల్లారెడ్డితో పాటు ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎర్కారంలో ఉద్రిక్తత.. గ్రామంలో పోలీస్ పికెటింగ్

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మావోయిస్టు నాయకులు వడ్డె ఎల్లయ్య ఈనెల 18న కిడ్నాప్ చేసి హత్యకు గురైనట్లు నిర్ధారణ కావడంతో శుక్రవారం రాత్రి మండలంలోని తన స్వగ్రామం ఎల్కారంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఎల్లయ్య ప్రత్యార్ధులు హత్యకు గురయ్యాడని తెలియడంతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి సంబురాలు జరుపుకోని కవ్వింపు చర్యలకు పాల్పడ్డట్లు సమాచారం. ఎల్లయ్య మృతితో తీవ్ర బాదలో ఉన్న కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు కోపోద్రిక్తులై ఎల్లయ్య ప్రత్యార్థుల ఇండ్లపై దాడికి దిగారు. ఈ దాడుల్లో పలువురి ఇండ్లలో గృహోసామాగ్రి ధ్వంసం చేశారు. వారి ఫిర్యాదు మేరకు పలువురు కాంగ్రెస్ నాయకులు, ఎల్లయ్య కుటుంబ సభ్యులపై పోలీసులు కేసు నమోదు చేశారు.

### గ్రామంలో పోలీస్ పికెటింగ్

ఎల్కారం గ్రామంలో గతంలో చోటు చేసుకున్న సంఘటలను దృష్టిలో ఉంచుకోని ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే ఆదేశాలతో డిఎస్‌పి రవి ఆధ్వర్యంలో గ్రామంలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో రాజకీయ ఘర్షణలు పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు.

### రెచ్చగోడితే రెచ్చిపోవద్దు: ఆర్డీఆర్

ఇతర రాజకీయ పార్టీల నాయకులు రెచ్చగోట్టేలా వ్యవహరిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవ్వరు కూడా రెచ్చిపోవద్దని సంయమనంతో ఉండాలని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి హితబోద చేశారు. చట్టం తన పని తాను చేస్తుందని చెప్పారు. ఎల్లయ్య మృతికి కారకులైన వారికి శిక్ష పడుతుందన్నారు. ఎల్లయ్య కుటుంబ సభ్యులకు తనతో పాటు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు

**ప్రజాపక్షం/ మునుగోడు :** కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని మునుగోడు ఎంఎల్‌ఏ, భువనగిరి పార్లమెంట్ పరిధి ఇంచార్జ్ కొమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తన వ్యక్తిగత క్యాంప్ కార్యాలయంలో మునుగోడు మండల బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం బూతు స్థాయి కార్యకర్తలు కష్టపడి పని చేయాలని కష్టపడ్డ ప్రతి కార్యకర్తలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన కేసీఆర్ వైఫల్యాలను గడపగడపకు తిరిగి కెసిఆర్ వైఫల్యాలను వివరించాలని అన్నారు. పార్టీ పిలుపు మేరకు కార్యకర్తలు నిస్వార్థంగా పార్టీ కోసం పనిచేసి రాజకీయంగా గౌరవం పొందాలన్నారు. పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు తూచా తప్పకుండా డబ్బుల కోసం పదవుల కోసం ఆశపడకుండా పార్టీ గెలుపు కోసం పార్టీ అభివృద్ధి కోసం ముందుకెళ్లాలన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి లక్ష్యంగా సాగునీరు ప్రభుత్వ కళాశాలలు రేషన్ కార్డులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మునుగోడు ప్రజలకు ప్రతి ఒక్కరికి అందేలా ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాస నేత, డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, జడ్పిటిసి నారబోయిన రవి ముదిరాజ్, వైస్ ఎంపీపీ అనంత లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, సీనియర్ నాయకులు పోలగోని సత్యం, నన్నూరు విష్ణువర్ధన్ రెడ్డి, పాల్గొన్నారు.

# రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్ :** సూర్యాపేట జిల్లా కేంద్రంలో జూన్ 2,3 తేదీల్లో నిర్వహించనున్న పిఓడబ్ల్యూ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి చంద్ర అరుణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరోమణిలు కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని విక్రమ్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సమాజంలో నేడు మహిళలు అనేక రకాల వివక్ష, అణిచివేత, దోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బేటి బచావో.. బేటి పటావో.. అన్న ప్రధాని మోదీ మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగిస్తూ తూపాకి మడమలతో గుద్దుతూ బాయినట్లతో పోడుస్తూ చిత్ర హింసలకు గురి చేస్తే స్పందించకపోవడం విచారకరం అన్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు బండి సంజయ్ లాంటి నాయకులు మహిళ రక్షణ కోసం మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మను ధర్మశాస్త్రాన్ని నరనరాన జీర్ణించుకున్న మన పాలకులు మహిళలను అడుగడుగున అవమానిస్తున్నారని అన్నారు. భారత రాష్ట్రపతి ద్రౌపతిముర్మును పార్లమెంట్ భవన ప్రారంభోత్సవానికి ఆహ్వానించకుండా మహిళ కావడంతో అవమానించారన్నారు. మతోన్మాదాన్ని రెచ్చగోట్టి రాజకీయ పబ్బం గడుపుతున్నారని చెప్పారు. రేషన్ దుకాణాల ద్వారా మహిళలకు 14 రకాలనిత్యవసర వస్తువులు అందించాలని చేసే పోరాటంలో పివోడబ్ల్యూ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి ఝాన్సీ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మనసాని చంద్రకళ, కొత్తపల్లి రేణుక, నాయకురాలు సూరం రేణుక, ఐతరాజు పద్మ పాల్గొన్నారు.

## వీరేశం ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన 'గుత్తా' టీం



**ప్రజాపక్షం/చిట్యాల :** బిఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లోకి చేరిన శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు అమిత్‌రెడ్డి బాటలో వారి అనుచర బృందం శనివారం రోజున నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటికి చెందిన 'గుత్తా' అనుచరవర్గం సుఖేందర్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ కండువాలను కప్పుకున్నారు. గుత్తా యువ సేన, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లుతో పాటుగా మున్సిపాలిటి కోఆప్షన్ సభ్యులు పాటి మాధవరెడ్డి, రైస్ మిల్లర్స్ మండల శాఖ అధ్యక్షులు తేరటుపల్లి హన్మంతు, నాయకులు గుండెబోయిన సైదులు, రంగా వెంకటేశ్వర్లు, మందడి జనార్ధన్‌రెడ్డి, కొండూరు నారాయణ, బూరుగు కృష్ణయ్య, శీలా సత్యనారాయణ, పోల పెద్దయ్య, వనపర్తి వెంకటేశ్వర్లు, వేలుపల్లి శంకరయ్య, కుక్కల భిక్షం, చిన్న పాక నాగరాజు తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి, డిసిసి నాయకులు పోకల దేవదాసు, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మి నర్సింహ్మా, జడల చిన్నమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రజక కులస్తులకు ప్రభుత్వం అండ : మంత్రి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** రజక కులస్తులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రజక సంఘం ఆధ్వర్యంలో రజక సంఘం జాతీయ కో ఆర్డినేటర్ కొల్లూరు మల్లేష్ శనివారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలసి రజకుల సమస్యలపై వినతిపత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ రజక వృత్తిదారుల సమస్యలపై స్పందించి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత రజక వృత్తిదారులు తమ దృష్టికి తీసుక వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని కోరారు.కాంగ్రెస్ విజయానికి మద్దతు ఇస్తామని రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.రజక సంఘం నాయకులు మంత్రి ఉత్తమ్‌ను శాలువాతో సన్మానించారు.కార్యక్రమంలో ఎంపిపి గూడెపు శ్రీనివాస్, రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి సత్తయ్య, దుగ్గి వర్మ, చిక్కుళ్ల లింగయ్య, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బాస్కెట్‌బాల్‌లో కోదాడకు వన్నె తేవాలి

**ప్రజాపక్షం/కోదాడ :** బాస్కెట్ బాల్ క్రీడలో కోదాడకు వన్నె తేవాలని పట్టణ సిఐ రాము అన్నారు. శనివారం పట్టణం లోని బాస్కెట్ బాల్ వేసవి శిక్షణా శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు.బాస్కెట్ బాల్ క్రీడకు ప్రపంచ దేశాల్లో మంచి గుర్తింపు ఉందన్నారు. శిక్షణ శిబిరంలో నైపుణ్యతను సాధించి క్రీడాకారులు జాతీయ,అంతర్జాతీయ స్థాయి పోటీల్లో విజేతలుగా నిలవాలన్నారు. కార్యక్రమంలో జాతీయ క్రీడాకారుడు ఇసాక్, కోచ్ వినయ్‌భాస్కర్ పాల్గొన్నారు.

## ఓటు వజ్రాయుధం లాంటిది

**ప్రజాపక్షం/కోదాడ :** ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు గురికావద్దని మున్సిపల్ కమిషనర్ రమాదేవి అన్నార. శనివారం పట్టణంలో చేసిన ఓటు హక్కు వినియోగంపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళాజాత ప్రదర్శన అనంతరం ఆమె మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో నాలుగు నియోజక వర్గాల్లో రెండు టీంలుగా ఓటు హక్కు వినియోగంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం జరుగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరిని ఎన్నికల సమయంలో పలువురిని ప్రలోభాలకు గురిచేస్తారని, ఎవరూ కూడా బహుమతులు తీసుకుని, డబ్బులకు, మద్యానికి మన ఓటు అమ్ముకోవద్దని సూచించారు. నిజాయితీగా ఓటు వేయడంతో ప్రజాస్వామ్యం పరిరక్షణ పరిరక్షణ చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పల్లెల లక్ష్మణ్, పాలకుర్తి శ్రీకాంత్, పల్లెల రాము, మేడిపల్లి వేణు, గజ్జి మంజుల, వంటేపాక ప్రియాంక, నెమ్మాది స్రవంతి, జూనియర్ అసిస్టెంట్ వీరబాబు, బాబురావు, బిఎల్‌వో నాగమణి, మీరా, మమత, సైదమ్మ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**ప్రజాపక్షం/మఠంపల్లి :** మండలంలోని కిందితండాకు చెందిన మాజీ సర్పంచ్ భూక్యా భరత్‌నాయక్ తన అనుచరులతో కలసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్యా మంజూనాయక్ సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా మంజూనాయక్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు.రానున్న పార్లమెంట్‌లో ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంట్ ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి విజయానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్యా నాగునాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజీలేని పోరాటాలు చేసిన అతుల్ కుమార్



**ప్రజాపక్షం/ మునుగోడు :** రైతు సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అతుల్ కుమార్ అంజన్ సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు శుక్రవారం అనారోగ్యంతో ఉత్తరప్రదేశ్ లక్నలో మరణించారు. వారికి వృత్తికి సిపిఐ మండల శాఖ శనివారం మండల కేంద్రంలో సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. నివాళులర్పించిన వారిలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి గురిజ రామచంద్రం , సిపిఐ మండ కార్యదర్శి చాపల శ్రీను, జిల్లా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్ చలపతి, లాలు, ఈదులకంటి కైలాస్,రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బండమీది యాదయ్య, ఎం పాండు, వనం వెంకన్న, రమేష్, సతీష్, ఆంజనేయులు, మాధవన్, సత్యమ్మ, కొండ అంజయ్య, గుర్రం రాములు, వి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



**ప్రజాపక్షం/ రామన్నపేట :** మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతుల సమస్యలను పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి అన్నారు. రైతులు, హమాలీ కార్మికులతో కలిసి స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి సీనియర్ అసిస్టెంట్ గాలయ్యకు వినతిపత్రం అందించి మాట్లాడారు. లారీ లోడ్ చేసిన ధాన్యం మిల్లర్ల టార్గెట్ అయిపోవడంతో ధాన్యం మండలంలో ఇప్పటికీ 50శాతం మాత్రమే పూర్తయిందని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించి మార్కెట్‌లో ధాన్యం పోసి నెలల తరబడి కాపలా ఉండాల్సి వస్తుందన్నారు. పట్టా కిరాయి పెరిగి రైతులకు భారం అవుతుందన్నారు. హమాలి కార్మికులకు కనీస కూలీ పడక వేరే పనికి వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకపోవడంతో సమస్య తీవ్రంగా మారిందన్నారు. మండలంలోని 26 కేంద్రాల్లో ఇదే పరిస్థితి నెలకొందన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, సీఐటీయూ నాయకులు గొరిగె సోములు, హమాలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బూడిద భిక్షం, నాయకులు నీలా అయిలయ్య, ఎర్ర కాటమయ్య, చిట్టిమల్ల సుదర్శన్, అంబాల నరసింహా, సల్ల గిరి, బొక్క మాధవరెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల నిర్వహణకు నాణ్యమైన శిక్షణ

**ప్రజా పక్షం/సూర్యాపేట :** ఎన్నికల విధుల నిర్వహించే అధికారులు, సిబ్బందికి నాణ్యమైన శిక్షణ అందిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్‌వి ఇంజనీరింగ్ కళాశాలలో సూర్యాపేట నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నిర్వహణ సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులు, ఉద్యోగులు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై ఏర్పాటు చేసిన పేసిలిటేషన్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎన్నికల నిర్వహణకు పిఒ, ఎపిఓలకు మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఆయా నియోకవర్గాల పరిధిలో ఏర్పాటుచేసిన పేసిలిటేషన్ కేంద్రాల్లో ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు ఈనెల 3 నుంచి 8 వరకు ఏర్పాటు చేసిన కేంద్రాల్లో తమ పోస్టల్ బ్యాలెట్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు 275 పోస్టల్ బ్యాలెట్లను ఉద్యోగులు వినియోగించుకున్నారని చెప్పారు. హాజరు కాని సిబ్బందికి ఈనెల 7న ఉదయం పది గంటలకు సూర్యాపేట ఎస్‌వి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన శిక్షణకు హాజరు కావాలన్నారు. లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని చెప్పారు. పేసిలిటేషన్ కేంద్రాల్లో ఎన్నికలను ఎన్నికల సిబ్బందికి ఏర్పాటు చేయడం పట్ల సూర్యాపేట ఆర్‌డివో, తహసీల్దార్ పని తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డివో వేణుమాధవరావు, తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, కృష్ణయ్య, మహేందర్ రెడ్డి, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చామలను గెలిపించాలి



**ప్రజాపక్షం/మునుగోడు :** మునుగోడు నియోజకవర్గంలోని వడ్డెరలంతా కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ఎంబిసి చైర్మన్ జెరిపాటి గోపాల్ వడ్డెర కులస్తులను కోరారు. శనివారం మండల కేంద్రంలో సత్య ఫంక్షన్ హాలులో నిర్వహించిన మునుగోడు నియోజకవర్గం వడ్డెర్ల కుల సంఘం నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వడ్డెరలంతా రాజకీయంగా ఎంపీటీసీలుగా, జడ్పిటిసిలుగా, ఎంపీపీలుగా ఎదగాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో నాకు ఎంబిసి చైర్మన్ పదవి దక్కిందని కాంగ్రెస్ పార్టీతోనే వడ్డెర కులస్తులకు న్యాయం చేకూరుతుందని అన్నారు. బోనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డికి ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ ఎంపిటిసి గండికోట హరికృష్ణ, సత్యనారాయణ రాజు, అంతయ్య, ముద్దంగుల నరసింహ, ఇద్దయా, నరసింహ, రూపని చంద్రయ్య, వరికుప్పల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పథకాలను వివరించాలి



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని బిజెపి మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం కోరారు. చౌటుప్పల్ లోని పార్టీ కార్యాలయంలో బూత్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోని కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించాలని అన్నారు. బిజెపి ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని తెలిపారు. కార్యకర్తలు బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు చినుకని మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య, జిల్లా అధికార ప్రతినిధి కైరంకొండ అశోక్, జిల్లా ఓబీసీ మోర్చా కోశాధికారి రాదారపు సత్తయ్య, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట కృష్ణ, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి నూనె మాధవి, రాష్ట్ర నాయకుల కర్నాటి ధనంజయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఫక్కీరు శ్రీనివాస్ రెడ్డి, లగ్గొని పాండు పాల్గొన్నారు.

## ముఖ్య కార్యకర్తల సమావేశం



**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో శనివారం సిపిఐ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థిగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 10కి పైగా సీట్లు సాధించడం ఖాయం అని ఆయన అన్నారు.

## కాంగ్రెస్‌లో కొనసాగుతున్న చేరికల పర్వం



**ప్రజాపక్షం/నందికొండ :** నాగార్జున సాగర్ నియోజకవర్గం లో మరో కొన్ని రోజులలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో ఇంకా చేరికలపర్వం కొనసాగుతూనే ఉంది ఇప్పటికే నియోజకవర్గంలో ముఖ్య నాయకులు కారు దిగి చేయి పట్టుకోవడంతో బిఆర్ఎస్ పూర్తిగా ఖాళీ అయి పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. శనివారం మరో ముఖ్య బిఆర్ఎస్ నాయకుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుత్త అమిత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మదర్ డైరీ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో పెద్దవూర జడ్పిటిసి అబ్బి డి కృష్ణారెడ్డి శనివారం బి ఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాదులోని ముఖ్యమంత్రి నివాసంలో రేవంత్ రెడ్డి వీరికి పార్టీ కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. వీరితోపాటు పెద్దవూర మండల ప్రజా పరిషత్ వైస్ ఎంపీపీ గోనె వివేక్ రావు,మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు గజ్జల లింగారెడ్డి, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ వాసుదేవుల సత్యనారాయణ రెడ్డి, వల్లపు రెడ్డి పార్టీలో చేరారు. అనంతరం పెద్దవూర జడ్పిటిసి అబ్బిడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీలో నిలిచిన కుందూరు రఘువీర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేస్తామని తెలిపారు.

## అన్నదాన కార్యక్రమం



**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని తుర్కలషాపురం గ్రామంలో శనివారం బొడ్రాయి, ఆంజనేయస్వామి వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎంపిటిసి కొర్న నరేష్, ఆలయ కమిటి సభ్యులు బిక్షమయ్య, మల్లేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లమ్మ మృతి బాధాకరం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** మండల కేంద్రానికి చెందిన మండలం మల్లేష్ యాదవ్ మాతృమూర్తి మండలం మల్లమ్మ మృతి బాధాకరం అని జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు రమావత్ తులసిరామ్ నాయక్‌లు అన్నారు. శనివారం మల్లమ్మ పార్థివ దేహానికి వారు పూలమాలలు వేసి, నివాళులర్పించి, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ చింతకుంట్ల గ్రామశాఖ అధ్యక్షుడు కావటి వెంకటేష్, పంది హరికృష్ణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి



**ప్రజాపక్షం /బీబీనగర్ :** ఈనెల 13న జరిగే భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా శ్యామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు శనివారము మండలంలోని వెంకిర్యాల గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేయాలని ఆయన ఓటర్లను కోరారు అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఫోటోల శ్యామ్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు అచ్చయ్య గౌడ్ ఎంపిటిసి గండు వసంత తదితరులు పాల్గొన్నారు.

## నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం /బీబీనగర్ :** ఘనంగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జన్మదిన వేడుకలు ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలను వెంకిర్యాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు యువజన సంఘాల నాయకులు ఆయన జన్మదిన సందర్భంగా శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకు అచ్చయ్య గౌడ్ రక్తాన్ని కృష్ణ బుయ్య సంతోష్ గౌడ్ భాస్కర్ రెడ్డి తదితరులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**ప్రజాపక్షం/తిరుమలగిరి :** మండలంలోని తాటిపాముల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు 200 ఆ పార్టీకి రాజీనామా చేసి శనివారం ఎమ్మెల్యే మందుల సామేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కడ్డువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. పార్టీలో చేరిన వారిలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నాని కృష్ణ, చెరుకు సోమయ్య, రామోజీ, చెరుకు శ్రీను, పోల శ్రీనివాస్ గౌడ్, కరిపోతుల సరితతో పాటు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజయ్య, మండల అధ్యక్షులు నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జమ్మిలాల్ నాయక్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, చేరికల కమిటీ మండల అధ్యక్షులు యర్ర యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకి సాజన్ కుమార్, మాజీ ఎంపిటిసి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీలోకి ఊపందుకున్న వలసలు

**ప్రజాపక్షం/దేవరకొండ :** దేవరకొండలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు ఉపందుకున్నాయి. బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. శనివారం దేవరకొండ ఎంఎల్‌ఎ నేనావత్ బాలునాయక్ సమక్షంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్ హన్మంతు వెంకటేష్‌గౌడ్, జెడ్పిటిసి మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్ ఆధ్వర్యంలో 2000 మంది బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన జెడ్పిటిసి అరుణ సురేష్, కౌన్సిలర్ వెంకటేష్‌గౌడ్‌లతో పాటు 2000 మందికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఎంఎల్‌ఎ బాలునాయక్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో అధికారంలోకి తీసుకువచ్చేంత వరకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి చేయి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపాలని అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి వచ్చే వారికి సముచిత స్థానం



ఉంటుందని అందరిని సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. నియోజకవర్గంలోని పెండింగ్ ప్రాజెక్టులన్నింటిని పూర్తిచేసి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని తెలిపారు. ఆగస్టు 15లోపు సిఎం రేవంత్‌రెడ్డి రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి తీరతామని బిఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు ఎవరూ పట్టించుకోవద్దని అన్నారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని బాలునాయక్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నర్సింహారెడ్డి, సిరాజ్‌ఖాన్, వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి, వెంకటయ్య, రాంసింగ్, హరికృష్ణ పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న



**ప్రజాపక్షం/ రామన్నపేట :** ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న అని ఈనెల 27న జరిగే వరంగల్, ఖమ్మ, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు తిమ్మాపురం మహేందర్‌రెడ్డి కోరారు. గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలిచిన తరువాత చేతకాక నిరుద్యోగులను వంచనకు గురి చేశాడన్నారు. ప్రస్తుత పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న తనకున్న ఆస్తిని ప్రభుత్వానికి రాసిచ్చి ఎమ్మెల్సీగా పోటీ చేయడం మామూలు విషయం కాదన్నారు.

## కాలువలకు పూడికతీత పనులు ప్రారంభం



**ప్రజాపక్షం/చందంపేట :** వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని నల్గొండ జిల్లా చందంపేట మండలంలో నీటి ఎద్దడిని తట్టుకునే విధంగా గత పది రోజుల నుండి ఉమ్మడి చందంపేట మండలంలోని చెరువులు, కుంటలను నింపేందుకు దేవరకొండ ఎంఎల్‌ఎ నేనావత్ బాలునాయక్ డిండి ప్రాజెక్టు నుండి నీటి విడుదలకు కృషి చేసిన తరుణంలో మండలంలోని మూడుదండ్ల, చందంపేట గ్రామాలలోని చెరువులకు నీరు పారేందుకు కాలువలు పూడిపోవడంతో శనివారం కాలువలకు పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేయించి ఎల్లవేళలా నీరు పారే విధంగా ఉండేందుకు కాలువలకు పూడిక పనులను ప్రారంభించడం జరిగింది. కాలువలు పూర్తి స్థాయిలో పనిచేసే విధంగా, డిండి ప్రాజెక్టు నీటితో గ్రామాలలోని చెరువులు, కుంటలు నిండే విధంగా చొరవ చూపిన దేవరకొండ ఎంఎల్‌ఎ నేనావత్ బాలునాయక్, పిఏసిఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డిలకు మూడుదండ్ల, చందంపేట గ్రామస్థులు, రైతులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నోముల మల్లయ్య, కో ఆప్షన్ సాధిక్, మాజీ సర్పంచ్ అనురాధ, మండల అధ్యక్షులు జర్పుల బద్య, సత్తిరెడ్డి, వంశీ, నగేష్, గ్రామశాఖ అధ్యక్షులు రాములు, కృష్ణ, నసీర్, భాస్కర్, వెంకటయ్య, జగదీష్, యల్లయ్య, కృష్ణరాజు, భాను, గిరి, రైతులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## నడ్డా పర్యటనను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో భాగంగా బిజెపి జాతీయ అధ్యక్షుడు జయ ప్రకాష్ నడ్డా ఈ నెల 6వ తేదీన నల్లగొండ పర్యటనకు వస్తున్నారని, స్థానిక మేకల అభినవ్ స్టేడియంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని నల్లగొండ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి కోరారు. శనివారం స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ప్రచారంలో భాగంగా నల్లగొండ పార్లమెంటు పరిధిలో ఎక్కడ తిరిగినా బిజెపి గెలవబోతుందనేది నిజమని గెలుస్తుందనేది సత్యం అన్నారు. ఐదేళ్లు నల్లగొండ ఎంపిగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏడు సెగ్మెంట్ల పరిధిలో ఏనాడు కనిపించలేదని, నియోజకవర్గంకు ఆయన చేసింది ఏమీ లేదన్నారు. పార్లమెంటులో ఐదేళ్లలో ఏనాడూ అభివృద్ధి గురించి మాట్లాడిన సందర్భం లేదని వారసత్వ రాజకీయాలు చేస్తూ తాత పోతే తండ్రి పేరు చెప్పుకొని ఎన్నికలలోకి వస్తున్నారన్నారు. సమావేశంలో పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, కో కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్, నూకల నరసింహారెడ్డి, కన్మంత రెడ్డి శ్రీదేవి రెడ్డి, వంగూరి రాఖి, పోతెపాక లింగస్వామి, దాయం భూపాల్ రెడ్డి, గడ్డం మహేష్, గుండ్లపల్లి శాంతి స్వరూప్, విద్యాసాగర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలి



**ప్రజాపక్షం/ రామన్నపేట :** సీపీఐ పార్టీ బలపరిచిన భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపుకై సీపీఐ మండల కౌన్సిల్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహా మాట్లాడుతూ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపుకై కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉట్కూరి భగవంతు, వీరమళ్ల ముత్తయ్య, బాలగోని మల్లయ్య, శివరాత్రి సమ్మయ్య, ఏనూతుల రమేష్, గంగాపురం వెంకటయ్య, ఉట్కూరి కృష్ణ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎంఎల్ఎ పర్యటన

**ప్రజాపక్షం /మోటకొండూర్ :** భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి మద్దతుగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మోటకొండూరు మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నట్లు మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి తెలిపారు. ఉదయం 8గంటలకు ఇక్కుర్తి, మాటూర్, అమ్మనబోలు, కాటెపల్లి,నాంచారి పేట,ముత్తిరెడ్డిగూడెం, చాడ తదితర గ్రామాలలో జరిగే ప్రచారంలో పాల్గొంటారని తెలిపారు. మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మండల కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మహిళ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,గ్రామశాఖ ప్రధానకార్యదర్శులు,కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బొడ్రాయికి జలాభిషేకం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** మండల కేంద్రంలో బొడ్రాయి పండుగ సందర్భంగా మహిళలు మొక్కులు చెల్లించుకుంటూ బొడ్రాయి దేవునికి జలాభిషేకం చేశారు. మండల కేంద్రంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జిలాభిషేక చేశారు.

## మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

**ప్రజాపక్షం/ఆలేరు :** వాహనదారులు మద్యం సేవించి వాహనాలను నడపొద్దని ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించాలని యాదాద్రి ట్రాఫిక్ సిఐ బి.రవికుమార్ అన్నారు. డ్రంకెన్ అండ్ డ్రైవ్ లో పట్టుపడిన 55 మంది వాహనదారులను ఆలేరు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జడ్జి సుమలత ముందు శనివారం ఆయన హాజరు పరిచారు.అందుకు పట్టుబడిన 55 మంది వాహనదారులకు 2 వేల రూపాయల చొప్పున జరిమానా విధించారని అదేవిధంగా అధికంగా మద్యం సేవించిన 21 మందికి ఒక రోజు జైలు శిక్షతో పాటుగా 2 వేల రూపాయల జరిమానా ,ఒకరికి రెండు రోజులు జైలు శిక్ష 2 వేల జరిమానా విధించారని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.రవికుమార్ తెలిపారు.

## రాష్ట్ర ఉత్తమ యువజన అవార్డు గ్రహీతకు సన్మానం



**ప్రజాపక్షం /ఆలేరు :** ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవ సందర్భంగా ఆలేరు పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు యువ కవి రాష్ట్ర ఉత్తమ యువజన అవార్డు గ్రహీత తిరుమలగిరి శ్రీనివాసును ప్రేమ సేవ సదనం స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ మహమ్మద్ కుర్షిదు పాషా ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జనం టీవీ శంకర్ మాజీ సర్పంచ్ లు ఆకవరం మోహన్ రావు సందుల సురేష్ నాయకులు చాగంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాలు ప్రారంభించడం అభినందనీయం

**ప్రజాపక్షం/ చౌటుప్పల్ :** వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శనివారం చలివేంద్రం ప్రారంభించారు.ఎండలు విపరీతంగా ఉన్న కారణంగా వేసవి కాలం పూర్త య్యే వరకు చలివేంద్రంతో ప్రతి రోజూ స్వచ్ఛమైన తాగునీటిని ప్రజలకు అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ సంస్థ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి, మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య ,అడ్వైజర్ కృష్ణారావు, కోశాధికారి శ్రీలత, ప్రధాన కార్యదర్శి ఉజ్జిని మంజుల పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే గ్రామాలు అభివృద్ధి



ప్రజాపక్షం/చివ్వెంల : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఉండ్రుగొండ, వల్లభాపురం, తుల్జారావుపేట, గుంపుల, తిరుమలగిరి, గుంజలూరు గ్రామాల్లో నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల్లో ఏలాగైన గెలవాలని బిఆర్ఎస్ నేతలు ప్రజల వద్దకు వచ్చి మాయమాటలు చెప్తున్నారని వారి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే ఐదింటిని అమలు చేశామని, రూ. 2లక్షల రైతు రుణమాఫీ ఆగస్టు 15న మాఫీ చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. రైతుల కష్టాలు తీర్చాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందన్నారు. రైతుల సంక్షేమం కోసం గతంలో ఎన్నో కార్యక్రమాలతో పాటు కరెంటు కష్టాలను తీర్చేందుకు మండల పరిధిలోని వట్టిఖమ్మం పహాడ్ వద్ద 400కెవి సబ్ స్టేషన్ ఏర్పాటు చేశామన్నారు. ఆయా గ్రామాల్లో వందలాది సబ్ స్టేషన్లు నిర్మించి రైతుల లోకరెంట్ కష్టాలు లేకుండా చేశామని చెప్పారు. నియోజకవర్గంలో ఇండ్లు లేని పేదలకు 15వేల ఇండ్లు కట్టించామని, పదేళ్ళ బిఆర్ ఎస్ పాలనలో ఎన్ని డబుల్ ఇండ్లు కట్టించారో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రజలకు చెప్పాలన్నారు. ఎన్నికల సమయంలోనే కనిపించే కమలం నేత తిరిగి పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వస్తారని వాటి ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి రఘువీరారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్, మాజీ జెడ్పిటిసి చింత మళ్ళ రమేష్, కౌన్సిలర్లు ఎలిమినేటి అభినయ్, జహీర్, నాయకులు కొండపల్లి దిలీప్ రెడ్డి, వెన్న మధుకర్ రెడి, శబరి తదితరులు పాల్గొన్నారు.

## విద్య విలువైన సంపద



ప్రజాపక్షం / మిర్యాలగూడ : విద్య విలువైన సంపద అని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకోని గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులకు అవసరమయ్యే పుస్తకాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికానికి చదువు అడ్డుకాదని, కష్టపడి చదివి తమ కలలను సాకారం చేసుకోవాలని సూచించారు. కష్టం విలువ తెలిసిన ప్రతి వ్యక్తి ఏకాగ్రత, పట్టుదలతో చదివితే ఏమైనా సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పాల్గొన్నారు.

## పిల్లలకు దుస్తులు పంపిణీ



ప్రజాపక్షం / మిర్యాలగూడ : శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామం గుల్బి కాలనీలో నిరుపేద పిల్లలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో తిష్టవేసిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. తాగునీరు, డ్రైనేజీ, వీది దీపాల కల్పనకు చర్యలు చేపడ్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల పెన్నిది బిఎల్ఆర్

ప్రజాపక్షం/ మిర్యాలగూడ : పేదల పెన్నిది బీఎల్ఆర్ అని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి అన్నారు. శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకోని శనివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మారెడ్డి రాజకీయాలకు రాకముందే సేవే మార్గం, ప్రేమే లక్ష్యం అనే నినాదంతో వెలకట్టలేని స్వచ్ఛంద కార్యక్రమాలను చేపట్టి బడుగు, బలహీనవర్గాల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే వ్యక్తి బీఎల్ఆర్ అని అన్నారు. వంద మంది యువకులు రక్తదానం చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. దేశంలో నల్లగొండ వైపు చూసేలా ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలుపు ఉండాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, ధీరావత్ స్కైలాబ్‌నాయక్, ముదిరెడ్డి నర్సిరెడ్డి, తమ్మడబోయిన అర్జున్, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, గంధం రామకృష్ణ, పందిరి అనిత, నాగలక్ష్మీ, రునాల్‌రెడ్డి, రవినాయక్ పాల్గొన్నారు.

## అతుల్‌కుమార్ అంజాన్ మరణం బాధాకరం



ప్రజాపక్షం/కోదాడ(చిలుకూరు) : సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యుడు, ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపి అతుల్‌కుమార్ అంజాన్ మృతి బాధాకరమని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డా వెంకటయ్య అన్నారు.శనివారం మండల కేంద్రంలో రైతు సంఘం నాయకులు అతుల్‌కుమార్ అంజాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ అతుల్‌కుమార్ మరణం సిపిఐ పార్టీకే కాకుండా దేశంలోని నిరుపేద ప్రజలతో పాటు రైతాంగానికి తీరనిలోటన్నారు. అనేక ఉద్యమాలలో పాలు పంచుకుని పేదప్రజల పక్షాన నమ్ముకున్న ఎర్రజెండా నీడన పనిచేశారన్నారు.ఆయన సిపిఐ పార్టీకి,అఖిల భారత కిసాన్ సభకు చేసిన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు ముక్కా వీరబాబు,కౌలు రైతుల సంఘం జిల్లా కౌన్సిల్ సభ్యుడు పిల్లుట్ల కనకరావు, వ్యవసాయ కార్మిక జిల్లా కౌన్సిల్ సభ్యుడు జల్లా శ్రీను,మేకపోతుల అంజయ్య సిరాపు రపు వెంకన్న,సారెడ్డి వెంకటరెడ్డి, సిలువేరు సిద్ధార్థ, కొండ శివ పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్‌ను ఓడించాలి



ప్రజాపక్షం/పాలకవీడు : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ బిజెపి, అవినీతికర బిఆర్ఎస్ పార్టీలను ఓడించి సెక్యూలర్ పార్టీ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ప్రజలను కోరారు.శనివారం మండలంలోని జాన్‌పహాడ్ గ్రామంలో నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.ఆయకట్టు చివరి ప్రాంత రైతుల చిరకాల ఆకాంక్ష అయిన ఇరిగేషన్ లిఫ్టులను పూర్తి చేస్తామని, మతసామరస్యానికి ప్రతీక అయిన జాన్‌పహాడ్ దర్గా అభివృద్ధికి కట్టుబడి ఉంటామన్నారు. ఎంపిపి గోపాల్‌నాయక్ మండలంలో జాన్ పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్, రైల్వే నిర్మాణంలో నష్టపోయిన రైతాంగానికి పరిహారం, తాగునీటి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో మండలం నుండి ఎంపి ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ ఇవ్వాలని, సిపిఎం, సిపిఐ పార్టీల సహకారాన్ని పూర్తి స్థాయిలో తీసుకోవాలని స్థానిక నాయకత్వానికి మంత్రి సూచించారు. కార్యక్రమంలో నల్లగొండ డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు, జడ్పిటిసి బుజ్జిమోతీలాల్, సిపిఎం మండల కార్యదర్శి అనంత ప్రకాష్, ముశం నరసింహ, ఎంపిటిసిలు దొంగల వెంకటయ్య, ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నరసింహారావు, జితేందర్‌రెడ్డి, తీగల శేషిరెడ్డి పాల్గొన్నారు.

## లౌకిక ప్రజాస్వామిక శక్తులను గెలిపించాలి




ప్రజాపక్షం/కోదాడ : పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించి లౌకిక ప్రజాస్వామిక శక్తులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వర రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పార సీతయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని సుందరయ్యభవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిజెపి పది సంవత్సరాల పాలనలో పేదలకు ఒరిగిందేమీలేదన్నారు.ప్రశ్నించే గొంతులపై అక్రమ పెడుతున్నారని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం ఇచ్చిన మాటలను నిలబెట్టుకోలేదన్నారు. నల్లధనం తెచ్చి ప్రతి అకౌంట్లో రూ.15లక్షలు జమ చేస్తామని చెప్పి నేటికి జమచేయలేదన్నారు.ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ అక్రమంగా,అప్పన్నంగా అంబానీ, ఆదానీ లకు కట్టబెడుతుందని ఆరోపించారు. పేద ప్రజలపై నిత్యవసర వస్తువుల భారం మోపిందన్నారు.కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకవచ్చి కార్మిక వర్గానికి తీరని నష్టం చేకూర్చిందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. రైతాంగం ఏడాది పాటు పోరాడి సాధించుకున్న డిమాండ్లు నేటికి పరిష్కారం చేయలేదన్నారు.దేశంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు.నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.విలేకరుల సమావేశంలో సిపిఎం నాయకులు మట్టిపల్లి సైదులు,మిట్టగడుపుల ముత్యాలు,జుట్టుకొండ బసవయ్య, బెల్లంకొండ సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పాలూరి సత్యనారాయణ,మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు,కౌన్సిలర్ గంధం యాదగిరి, షేక్ షాబుద్దీన్,సిపిఎం మండల కార్య దర్శులు రాపోలు సూర్యనారాయణ,అలసగాని బ్రహ్మయ్య, కురువెట్ల శ్రీను, సోమపంగు రాధాకృష్ణ, తిరుపతయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



ప్రజాపక్షం/దేవరకొండ : కొండమల్లేపల్లి మండలంలోని రామునిగుండ్ల తండా, చింతకుంట్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శనివారం ఎంఎల్ఏ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డి, జెడ్పిటిసి సలహాదారుడు యుగేందర్‌రెడ్డి, కొల్‌ముంతల్‌పహాడ్ ఎంపిటిసి రాణిరాజునాయక్, మాజీ ఎంపిటిసి లాలునాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్యనాయక్, నియోజకవర్గ యూత కాంగ్రెస్ అధ్యక్షులు హరికృష్ణ, గంధం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 3వ రోజు నలుగురు నామినేషన్ దాఖలు

ప్రజాపక్షం/నల్లగొండ : నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఉప ఎన్నిక స్థానానికి నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుంది. శనివారం మూడవ రోజు నలుగురు అభ్యర్థులు తమ నామినేషన్‌ను దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులు దైద సోమసుందరం, బక్క జడ్సన్, భైరవభట్ల శ్రీనివాస రావు, నేషనల్ నవక్రాంతి పార్టీ అభ్యర్థి కర్నె రవి, నామినేషన్ పత్రాలను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ములుగు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి కి నామినేషన్ దాఖలు చేశారు.

## కిట్స్‌లో ముగిసిన స్వర్ద 2కె24 ఫెస్ట్ వేడుకలు




ప్రజాపక్షం/కోదాడ : పట్టణంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గత రెండురోజుల నుండి నిర్వహిస్తున్న స్వర్ద 2కె 24 ఫెస్ట్ వేడుకలు శనివారం ముగిశాయని కళాశాల ప్రిన్సిపల్ గాంధీ చెప్పారు. రెండవ రోజు ఫెస్ట్ ముగింపులో భాగంగా ప్రదర్శించిన ఫ్యాషన్ షో పాటలు,నృత్యాలు అలరించాయి. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్,డాక్టర్ నీలా సత్యనారాయణ సాంస్కృతిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందచేసి మాట్లాడారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని ఉన్నతస్థాయిగా ఎదగాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కళాశాల యజమాన్యం అన్ని సదుపాయాలు కల్పి స్తుందన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల స్థాయిలో, జాతీయ స్థాయిలో ఫెస్ట్ నిర్వహించడం కళాశాలకు గర్వకారణమన్నారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు, డైరక్టర్ డాక్టర్ నాగార్జునరావు, ఫెస్ట్ కన్వీనర్లు డాక్టర్ ఎజార్, నరేష్‌రెడ్డి, హెచ్‌వోడిలు రమేష్,స్రవంతి,జనార్దన్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు

ప్రజాపక్షం/గరిడేపల్లి : మండలంలోని కల్మల్‌చెర్వు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొల్లగాని సైదులుతో పాటు మరికొందరు నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ వారికి పార్టీ కండువాలను కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో అనంతు సత్య నారా యణ, అమరవరపు రాము, షేక్ బాబా, నలబోలు సైదిరెడ్డి, గుగులోతు రాంరెడ్డి, రేగట్టి ముత్యాలు, రేగట్టి సత్యనారాయణ, షేక్ మల్సూర్,షేక్ సైదా,షేక్ పాషా, అక్బర్‌లు ఉన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, గుండు రామాంజిగౌడ్, బచ్చలకూరి కృష్ణప్రసాద్, ఎంపిపి సుజాతశ్రీనివాస్‌గౌడ్,బచ్చలకూరి మట్టయ్య, పైడిమర్రి రంగనాథ్, కటకం రమేష్, శ్రీనివాస్‌గౌడ్,మీసాల యోహాన్,కృష్ణారెడ్డి,గుండ్ల సత్యనారాయణరెడ్డి,సుధాకర్‌రెడ్డి, నట్టె విజయ్,జానకయ్య,అనిల్‌రెడ్డి, ప్రేమ్ కుమార్, నాగేష్, నరసింహారావు, రవీందర్‌రెడ్డి, బొల్లగాని నాగేష్, అనంతు వెంకన్న పాల్గొన్నారు.

# కాం(గ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరూ ఆపలేరు

**ప్రజాపక్షం/గరిడేపల్లిః** పార్లమెంట్ ఎన్నికల్లో కాం(గ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరూ ఆపలేరని రాష్ట్ర నీటి పారుదల,పౌరసరఫరాలశాఖ మం(త్రి నలమాద ఉత్త మ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేం(ద్రంలో మండల కాం(గ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వ హించిన పార్లమెంట్ ఎన్నికల (ప్రచార కార్య(క్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మం(త్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల తరు వాత బిఆర్ఎస్ ఖాళీ కావడం ఖాయమన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో (ప్రజలు విసిగిపోయారని, ఇంది రమ్మ రాజ్యంలో (ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నార న్నారు. రాహుల్‌గాంధీ నాయకత్వంలో దేశంలో కాం(గ్రెస్ (ప్రభుత్వం ఏర్పడుతుందని బిజెపిని (ప్రజలు ఇంటికి పంపడం ఖాయమన్నారు. బిజెపి నయావం చన మాటలకు (ప్రజలకు నమ్మి అధికారం అప్పజెప్పితే చేసిందేమీ లేక రైతులను తీ(వస్థాయిలో ఇబ్బంది పెట్టిం దన్నారు. బిజెపి బిఆర్ఎస్ తెరచాటు రాజకీయం చేస్తుందన్నారు. వందరోజుల్లో ఆరుగ్యారెంటీలను అమలు చేసిన (ప్రభుత్వం మాదేనన్నారు. మా (ప్రభు త్వానికి (ప్రజలు అండగా ఉండి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీ ర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఎన్ని



కల (ప్రచార కార్య(క్రమంలో మాజీ మం(త్రి కుందూరు జానరెడ్డి, సూర్యాపేట, నల్లగొండ జిల్లాల కాం(గ్రెస్ అధ్యక్షులు, నియోజకవర్గ, మండల నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

## ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించండి

**(ప్రజాపక్షం / మిర్యాలగూడ :** ఇండియా కూటమి కాం(గ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని సీఐటీయూ రాష్ట్ర నాయకుడు డబ్బికార్ మల్లేష్ కోరారు. శనివారం పట్టణంలోని ఎఫ్ సీఐ గోదాం వద్ద హమాలీ కార్మికులకు కరప (త్రాలు అందించి మాట్లాడార. కార్మిక చట్టాలకు తూట్లు పొడిచేందుకు (ప్రధాని మోడి కు(ట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే కేం(ద్రంలోని బీజేపీకి మద్దతు తెలుపు తారని, అలాంటి పార్టీలను ఓడించాలని కోరారు. కార్య(క్రమంలో నాయకులు మల్లు గౌతంరెడ్డి, తిరుపతి రామ్మూర్తి, అంజన్‌రావు, వెంకటేశ్వర్లు, కార్మికులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో మహిళ మృతి... మరో మహిళ పరిస్థితి విషమం

**(ప్రజాపక్షం / మిర్యాలగూడ :** విద్యుత్ షాక్‌తో మహిళ మృతిచెందిన సంఘటన శనివారం నల్ల గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం సుందర్‌న గర్‌లో చోటు చేసుకుంది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల (ప్రకారం గుంజ ఎంకమ్మ (45) దుస్తులు ఉతికి ఆరవేస్తున్న (క్రమంలో పక్కనే ఉన్న విద్యుత్ తీగలు తగలడంతో ఒక్క సారిగా షాక్‌కు గురైంది. అక్కడే ఉన్న ఆకుట్ల రమాదేవి గమినించి ఎంకమ్మను కాపాడబోయి ఆమె కూడా విద్యుదాఘాతానికి గురైంది. కుటుంబసభ్యులు ఇరువురిని చికిత్స నిమిత్తం ఏరియా ఆసుప(త్రికి తరలించగా అప్పటికే ఎంకమ్మ మృతిచెందింది. రమాదేవి పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు నల్లగొండ (ప్రభుత్వ ఆసుప(త్రికి తరలించారు. కాగా మృతు రాలికి ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉండగా అందరికి పెళ్లిళ్లు అయ్యాయి. భర్త విక లాంగుడు.

## హోం ఓటింగ్ మొదటి రోజు (ప్రశాంతం

**(ప్రజాపక్షం / మిర్యాలగూడ :** మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో హోం ఓటింగ్ మొదటిరోజు శనివరం (ప్రశాంతంగా ముగి సింది. మిర్యాలగూడ నియోజకవర్గంలో 363 దివ్యాంగులు, 85 ఏండ్ల వయో వృద్ధులు ఉండగా పది రూట్లలో పోలింగ్ సెక్టారల్ అధి కారి, పీవో, ఏపీవో, ఓపీవో, ఒక కానిస్టేబుల్‌లు బ్యాలెట్ బాక్స్‌తో ఓటరు వద్దకు వద్దకు వెళ్లి ఓటును ఓటు బక్సాలో వేయించారు. బయలు దేరే ముందు ఖాళీ బ్యాలెట్ బాక్స్‌ను అన్ని రాజ కీయ పార్టీల (ప్రతినిధులకు చూపి వారి ముందు బక్సాకు సీల్ వేయించి సంతకాలు చేయించారు. హోం ఓటింగ్‌కు అధికారులు, సిబ్బందిని పంపే (ప్రక్రియను ఆర్డీవో, తహసీ ల్దార్ హరిబాబులు పర్యవేక్షించారు.

## మహేందర్‌రెడ్డికి జాతీయ స్థాయి బెస్ట్ (ప్రెసిడెంట్ అవార్డు

**(ప్రజాపక్షం/నల్లగొండ :** నష్టాల్లో నడిచిన జిల్లా సహ కార కేం(ద్ర బ్యాంకును లాభాల బాటలో తీసుకొచ్చి అన్ని రంగాలలో అభివృద్ధి చేసినందుకు నల్లగొండ సహ కార కేం(ద్ర బ్యాంకు చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డికి ఇంటలెక్చువల్ పీపుల్స్ ఫౌండేషన్ సంస్థ జాతీయ స్థాయి బెస్ట్ (ప్రెసిడెంట్ అవార్డును అందజేసింది.ఈ సందర్భంగా డిసిసిబి కార్యాలయంలో పాలక మండలి, బ్యాంకు యూనియన్ ఆధ్వర్యంలో అవార్డు అందు కున్న చైర్మన్ మహేందర్‌రెడ్డిని ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసిసిబి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సమయంలో బ్యాంకు కేవలం 9వందల కోట్లతో ఉందని, అట్టి బ్యాంకును 2,400 కోట్ల వరకు పెంచుకోవడం జరిగిందన్నారు. బ్యాంకులో డిఫాజిట్లు నాడు 4వందల కోట్లు ఉంటే 2024, మార్చి 31 నాటికి 674 కోట్లతో 68.5 శాతం పెరుగుదల జరిగిందన్నారు. అదేవిధంగా నిరర్ధక ఆస్థులు 2020 నాటికి 43 కోట్లు ఉంటే 2024 నాటికి 30 కోట్లు ఉన్నాయని వీటిలో 13 కోట్లు వసూల్ చేయడం జరిగిందన్నారు. బ్యాంకు లాభాలు 2020 లో 7.9 ఉంటే 2024 నాటికి 82.42 శాతం పెంచుకో వడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా దీర్ఘకాలిక



రుణాలు, ధీర్ఘకాలిక రుణాల సబ్సిడీతో పాటు ఎద్యుకే షన్ లోన్లపై (ప్రత్యేక (శద్ధ పెట్టడం జరిగిందని, దీని ద్వారా 1,334 మందికి 217 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. తాము చేస్తున్న బ్యాంకు అభి వృద్ధిని గుర్తించి దేశవ్యాప్తంగా ఉన్నటువంటి 540 జిల్లా సహకార కేం(ద్ర బ్యాంకులలో 5 బ్యాంకు చైర్మన్లకు బెస్ట్ (ప్రెసిడెంట్ అవార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. అందులో తెలంగాణ, గుజరాత్, తమిళనాడు, బెంగు ళూరు, కేరళా రాష్ట్రంలోని చైర్మన్లు అవార్డులు అందుకో వడం జరిగిందని తెలిపారు. సన్మాన కార్య(క్రమంలో సిఈఓ శంకర్‌రావు, జిఎం వసంతరావు, డైరెక్టర్ రాఘవా చారి, పాషం సంపత్‌రెడ్డి, జె.శ్రీనివాస్, కరుణ, యూనియన్ నాయకులు రాజు, మాధవ్, రవీందర్, శ్రీధర్‌రెడ్డి, సంపత్, రాజేష్ ఉన్నారు.

## చేనేత కార్మికులు ఆర్థిక స్వావలంబన సాధించాలి

**(ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** చేనేత కార్మికులు వినూత్నంగా సృజనతో వస్త్రాలపై కళాకృతులు వేస్తూ ఆర్థిక స్వావలంబన సాధిస్తూ సంఘంలో గౌరవంగా జీవించడానికి (ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా చేనేత ధరించాలని కోరారు.శు(క్రవారం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ (ప్రతిష్టాన్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు వెన్ రెడ్డి సంధ్యా రాజు ఆధ్వ ర్యంలో 20 మంది (ప్రతినిధుల బృందం భూదాన్ పోచంపల్లి లోని భూదాన్ గంగో(త్రి వినోబా మందిరం సందర్శించి ఆచార్య వినోబా భావే చారి(త్రక విషయా లను అడిగి తెలుసుకున్నారు. ఆనాటి ముఖ్య ఘట్టాలకు సంబంధించిన ఫోటో గ్యాలరీ నీ తిలకించారు. పోచం పల్లి నుండి (ప్రారంభమైన భూదాన్ ఉద్యమం నాటి నుండి నేటి వరకు గల వివరాలను పూర్తిగా తెలుసుకు న్నారు.భూదాన్ గంగో(త్రి లో ఏర్పాటు చేసిన (గ్రంథాల యాన్ని సందర్శించారు.చేనేత కార్మికుల ఇండ్లను సంద ర్శించి చేనేత బట్టల యొక్క (ప్రాముఖ్యతను కష్టసుఖా లను అడిగి తెలుసుకుని (ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించి సంస్కృతిక వారసత్వ సంపదను కాపాడి ఆరోగ్యం కాపాడుకోవాలని ,పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కోరారు.టూరిజం హౌస్ ను తిలకించారు దేశ విదేశాల నుంచి వచ్చే పర్యాటకులు విషయాలను తెలుసుకున్నారు.ఈ కార్య(క్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ యానాల (ప్రభాకర్ రెడ్డి ,రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవీబి కృష్ణారావు, వినోబా మందిరం బాధ్యులు కొయ్యడ నరసింహ గౌడ్,వేషాల మురళి, ,(ట్రస్మ నల్లగొండ పట్టణ అధ్యక్షులు ఎండి అజీజ్ షరీఫ్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ (ప్రతినిధులు డాక్టర్ ఉజ్జిని మంజుల, బొబ్బిలి సంధ్,పోలోజు శ్రీలత,శోభారాణి, భవాని, నీరజ, మమత,పుష్ప ,కీర్తన ,ఝాన్సీ రాణి, జయ,నీరజ, రూపపాల్గొన్నారు.

## గడీల పాలన పాయే.. (ప్రజా పాలన వచ్చే..



**(ప్రజాపక్షం /ఆలేరు :** కేం(ద్రంలో రాష్ట్రంలో 10 సంవత్సరాలు (ప్రజ లను ఇబ్బంది పెట్టి ఒక ఇల్లు ఒక రేషన్ కార్డు (గ్రామాలను అభివృద్ధి చేయకుండా ఒక దుర్మార్గమైన పాలన రాష్ట్రంలో కేసీఆర్ కేం(ద్రంలో నరేం(ద్ర మోడీ చేశారని ఒక నాలుగు నెలల ముందు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చామని మొత్తం మీద గడిల పాలన పాయే (ప్రజా పాలన వచ్చిందని ఆలేరు ఎమ్మెల్యే (ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం విలేక రుల సమావేశంలో మాట్లాడుతూ దుర్మార్గమైన పాలన కొనసాగించిన కెసిఆర్ ని ఎలాగైతే ఇంటికి పంపిం చాము కేం(ద్రంలో కూడా మత (ప్రచారం చేస్తూ కులాల మధ్య చిచ్చుపెట్టె బిజెపి నీ అధికారం దింపాలం కేం(ద్రంలో రాహుల్ గాంధీ (ప్రధానమం(త్రి కావాలని అందుకు బోనగిరి పార్లమెంటు ఎంపీ అభ్యర్థి చాపల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. గతంలో ఎలక్షన్ల ముందు మీ అందరూ ఖాతాలు ఓపెన్ చెయ్యండి అని ఒక్కొక్కరి ఖాతాలో 15 లక్షల రూపాయలు డబ్బులు వేస్తారని నరేం(ద్ర మోడీ చెప్పిన మాటలు ఎటుపోయాయని (ప్రశ్నించారు రైతులు మీద నల్ల చట్టాలు తెచ్చి రైతులు చనిపోయే విధంగా చేసినందుకు ఓటు వాడికి హక్కు నరేం(ద్ర మోడీకి లేదని అన్నారు నరేం(ద్ర మోడీ రాష్ట్రానికి ఇచ్చింది ఏముంది గాడిద గుడ్డు తప్ప అని అన్నారు. టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి పార్టీ జిల్లా అధ్యక్షులు అన్నం సంజీవరెడ్డి బ్లాక్ కాం(గ్రెస్ జిల్లా అధ్యక్షులు వీర సారపు యాదగిరి మండల ఎంపీపీ గంధ మల్ల అశోక్ నాయకులు బీజాన భాస్కర్ పోరెల సతీష్ జూకంటి రమేష్ వల్లపు ఉప్పలయ్య కంతి మధు బండ పర్వతాలు గాజుల దశరథ దూసరి మురళి తుంగ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాం(గ్రెస్‌లో చేరిన పిఏసిఎస్ మాజీ చైర్మన్



**(ప్రజాపక్షం/నడిగూడెం :** మండలంలోని బృందావనపురం (గ్రామానికి చెందిన నడిగూడెం (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ పుట్ట రమేష్ కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి సమక్షంలో శనివారం కాం(గ్రెస్ పార్టీలో చేరడం జరి గింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి రమేష్ కాం(గ్రెస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్య(క్రమంలో బృందావనపురం కాం(గ్రెస్ (గ్రామశాఖ అధ్యక్షుడు బొడ్డు గోవర్ధన్, పుట్ట చం(ద్రయ్య, కంభంపాటి చైతన్య, శ్రీనివాస్, మాతంగి మాధ రావు, చం(ద్రరావు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు కష్టపడి పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

**రెండవ విడత ఈవిఎంల రాండమైజేషన్**

పార్లమెంటు ఎన్నికలలో పోటీలో ఉన్న రాజకీయ పార్టీల అభ్య ర్థులు, స్వతం(త్ర అభ్యర్థుల సమక్షంలో రెండవ విడత ఈవిఎంల రాండమైజేషన్‌ను శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో కేం(ద్ర ఎన్ని కల సంఘం పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్య వంశీ సమక్షంలో నిర్వహించారు. ఈ రాండమైజేషన్ సంద ర్భంగా నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందనా పోటీలో ఉన్న అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేశారు. పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా బ్యాలెట్ యూనిట్లు కం(ట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్ల రాండమైజేషన్ (ప్రక్రియలో ఎటువంటి సందేహాలు లేవని పోటీ లో ఉన్న అభ్యర్థులు, వారి ఏజెంట్లు తెలిపారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.(శ్రీనివాస్, ఏ ఆర్ ఓ లతోపాటు , బిఆ ర్ఎస్ అభ్యర్థి ఏజెంట్ పంకజ్ యాదవ్, బి ఎస్ పి ఏజెంట్ (శీను, డి.ఎస్.పి ఏజెంట్ లింగయ్య, స్వతం(త్ర అభ్యర్థులు చొల్లేటి (ప్రభా కరాచారి, పాలకూరి రవి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## చామలను గెలిపించండి... అభివృద్ధి బాధ్యత నాది

(మొదటి పేజీ తరువాయి)

తప్ప మరెవ్వరూ మిగలరని అన్నారు. కుల రాజకీయాలు చేసే మతతత్వ బిజెపిని (ప్రజలు ఆదరించే పరిస్థితి లేదని అన్నారు. నేటి నుండి (ప్రతి బూత్ లో ఇంటింటికి వెళ్లి నాలుగు నెలల కాం(గ్రెస్ పాలనలో చేసిన అబివృద్ధి సంక్షేమ పథకాలను (ప్రజలకు వివరిం చాలని అన్నారు. (ప్రతి ఓటరును కలిసి కాం(గ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసే విధంగా (ప్రచారం నిర్వహించాలని సూచిం చారు. ఈ సమావేశంలో టిపిసిసి (ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత, కాం(గ్రెస్ పార్టీ చండూరు మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం, పార్టీ పట్టణ అధ్యక్షుడు అనంత చం(ద్రశేఖర్‌గౌడ్, జిల్లా నాయకులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, కావలి ఆంజనేయులు, పల్లె వెంకన్న, దోటి వెంకటేష్ యాదవ్, కోడి గిరిబాబు, కదారి లక్ష్మ ణ్ యాదవ్,గందు వెంకట్‌గౌడ్, మంచుకొండ సంజయ్ , సాపిడి రాములు, భూతరాజు దశరథ తదితరులు పాల్గొన్నారు.

## 41 మంది హోమ్ ఓటింగ్



**(ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** మండలంలో ఎలక్షన్ కమి షన్ ఆదేశాల మేరకు హోమ్ ఓటింగ్ కార్య(క్ర మంను నకిరేకల్ అసెంబ్లీ సెగ్మెంట్ అసిస్టెంట్ రిట ర్నింగ్ ఆఫీసర్ ఆధ్వ ర్యంలో దిగ్విజయంగా పూర్తి చేశారు. ఈ కార్య(క్ర మంలో భాగంగా హోం ఓటింగ్ టీమ్స్ ను రెండుగా ఏర్పాటు చేయగా,హోం వోటింగ్ కొరకు దరఖాస్తూ చేసుకున్న 43 మంది ఓటర్లలో 41 మంది ఓటు ను వినియోగిం చున్నారు. మరో ఇద్దరిలో ఒక్కరు మరణించగా మరొక్కరు అందు బాటులో లేరు. ఇట్టి కార్య(క్రమం ను రెండు రోజుల పాటు అధికా రులు నిర్వహించారు.